కొత్త అవకాశాలకు క్యూబర్‌నెటిస్!

ఇటీవల ఐటీలో ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు ఎదురవుతున్న ప్రశ్న.. క్యూబర్‌నెటిస్‌లో ప్రావీణ్యం ఉందా అని!.. వివిధ అప్లికేషన్లను ఉపయోగించడంలో ప్రస్తుతం ఇదొక ముఖ్యమైన టెక్నాలజీ. దీనిపై అవగాహన పెంచుకోవడం ద్వారా డెవలపర్, అడ్మినిస్ట్రేటర్‌గా అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. మరిన్ని వివరాలు పరిశీలిస్తే..

క్యూబర్‌నెటిస్‌ను గూగుల్ తొలిసారిగా 2014లో అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీ కంటైనర్లతో అనుసంధానమై ఉన్న పనులను ఆటోమేట్ చేస్తుంది. దీన్ని అభివృద్ధి చేసేవరకూ గూగుల్ డాకర్‌ను ఉపయోగించింది. క్యూబర్‌నెటిస్ వచ్చాక.. పరిశ్రమకు పూర్తిస్థాయిలో ఉపయోగపడగలదు అని గమనించి ఉచిత, ఓపెన్‌సోర్స్ ప్రాజెక్టుగా విడుదల చేసింది. ఇప్పుడది విజయవంతంగా నడుస్తోంది. 2022 చివరినాటికి 61 శాతానికి పైగా సంస్థల్లో కంటైనర్ ఆర్కెస్ట్రేషన్ కోసం క్యూబర్‌నెటిస్‌నే ఉపయోగిస్తున్నారు.

ఏళ్లు గడిచేకొద్దీ మారుతున్న అవసరాలకు తగిన విధంగా కూబర్‌నెటిస్ కూడా అభివృద్ధి చెందుతూ వచ్చింది. '2022 స్టాక్ ఓవర్‌ఫ్లో డెవలపర్ సర్వే' ప్రకారం.. కూబర్‌నెటిస్ ఇంజినీర్లకు రానున్న కాలంలో మరింత డిమాండ్ పెరగనుంది.

● క్యూబర్‌నెటిస్ ఒక ఓపెన్‌సోర్స్ ప్లాట్‌ఫామ్. ఇది కంటైనర్ అప్లికేషన్లకు సంబంధించి మాన్యువల్ అప్లికేషన్లను ఆటోమేట్ చేస్తుంది. గ్రూప్‌గా ఉన్న హోస్ట్‌లను క్లస్టర్ చేసుకుంటే.. అలాంటి క్లస్టర్లను క్యూబర్‌నెటిస్ సహాయంతో సులభంగా నిర్వహించవచ్చు.

ఉపయోగం ఏంటి?

క్యూబర్‌నెటిస్.. సంస్థలకు రకరకాలైన పనులకు ఉపయోగపడుతుంది. ఆర్కెస్ట్రేషన్ టూల్‌గా ముఖ్యపాత్ర పోషిస్తుంది. దీనివల్ల కంటైనర్లు టాస్కులను సులభంగా నిర్వహించడంతోపాటు రిస్కులను తగ్గిస్తాయి. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మైక్రోసర్వర్లను ఉపయోగించేటప్పుడు ఆర్గనైజేషన్ కోసం ఇది అవసరం పడుతుంది. ● ప్రొడక్షన్ ఎన్విరాన్‌మెంట్స్‌లో కంటైనర్లను ఉపయోగించడం మొదలుపెట్టాక క్యూబర్‌నెటిస్ అవసరం బాగా ఉంటుంది. ఫిజికల్, వర్చువల్ మెషీన్లలో కంటైనర్లను షెడ్యూల్, రన్ చేయడానికి దీని అవసరం బాగా ఉంటుంది. అంతేకాకుండా ఇది లోడ్స్‌ను సమతూకంలో ఉంచుతుంది.

● డెవలపర్స్, ఆపరేషన్స్ టీమ్స్ వారికి క్యూబర్‌నెటిస్ బాగా ఉపయోగపడుతుంది. ఉత్పాదకత పెంచడంలోనూ, బృందాలను సమన్వయం చేయడంలోనూ, వినియోగదారుడికి మెరుగైన సేవలు అందించడంలోనూ ఇది అక్కరకొస్తుంది.

ఇంకా..

ఆర్కెస్ట్రేషన్ ఫ్రేమ్‌వర్క్ లేకపోతే.. సర్వీసులు ఎక్కడో ఒకచోట రన్ అవుతూ.. ఏదైనా ఇబ్బంది ఎదురైతే దాన్ని ఎదుర్కోవడం కష్టమైపోతుంది. అదే ఈ ఫ్రేమ్‌వర్క్ ఉంటే రన్ ఎన్విరాన్‌మెంట్ ఎలా ఉండాలో యూజర్ నిర్ణయించవచ్చు, అంతా అతడి చేతుల్లో ఉంటుంది. ఇందుకు క్యూబర్‌నెటిస్ సహాయపడుతుంది. ఇందులో వివిధ రకాల టూల్స్ ఉంటాయి. ఇది కాన్ఫిగరింగ్, డిప్లాయింగ్, మేనేజింగ్, మానిటరింగ్ మాత్రమే కాకుండా ఇంకా పెద్దస్థాయి అప్లికేషన్లను కూడా సులభంగా చేయగలుగుతుంది.

● ఒకప్పుడు సంస్థలు అప్లికేషన్లను ఫిజికల్ సర్వర్ల మీద నడిపించేవి. ఇది రిసోర్సు వినియోగంలో సమస్యలకు కారణమయ్యేది. ఒకేచోట రెండు అప్లికేషన్లు రన్ అవుతూ ఉంటే.. కొన్నిసార్లు ఒక అప్లికేషన్ ఎక్కువ రిసోర్సును ఉపయోగించుకోవడం వల్ల మరో అప్లికేషన్ తక్కువగా పర్ఫామెన్స్ చూపించేది. అలా అని ఎక్కువ ఫిజికల్ సర్వర్లను ఉంచడం సంస్థలకు ఆర్థికంగా భారమవుతుంది. దీని కారణంగా వర్చువలైజేషన్ తెరమీదకు వచ్చింది. ఆ తర్వాత క్యూబర్‌నెటిస్ వంటి సాంకేతికత వినియోగం పెరిగింది.

నేర్చుకోవడం ఎలా..?

క్యూబర్‌నెటిస్ క్లస్టర్ ఆర్కెస్ట్రేషన్ సిస్టమ్ ప్రాథమిక అంశాల నుంచి నేర్చుకోవాలి. కంటైనరైజ్డ్ అప్లికేషన్ క్లస్టర్‌ను డిప్లాయ్ చేయడం, అప్డేట్ చేయడం, డీబగ్ చేయడం.. వంటివన్నీ నేర్చుకోవాలి. ఇది నేర్చుకోవడం మొదలుపెట్టే ముందు డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్, అథెంటికేషన్ అండ్ ఆథరైజేషన్, కీ వాల్యూ స్టోర్, ఏపీఐ, వైఏఎంఎల్, కంటైనర్, సర్వీస్ డిస్కవరీ, వంటి అంశాలపై అవగాహన ఉండాలి.

● తర్వాత దీని ఆర్కిటెక్చర్‌ను అర్థం చేసుకోవాలి. కంట్రోల్ ప్లేన్, వర్కర్ నోడ్, యాడ్‌ఆన్ కాంపొనెంట్స్, నెట్‌వర్క్ డిజైన్‌ను తెలుసుకోవాలి. కాన్ఫిగరేషన్స్‌తోపాటు, ఆబ్జెక్ట్స్, రిసోర్సులను నేర్చుకోవాలి.

కోర్సులు

దీనికి సంబంధించి సర్టిఫికేషన్ కోర్సులు చాలానే అందుబాటులో ఉన్నాయి. ఎడ్ఎక్స్, ఎడ్యురేకా, అప్‌గ్రాడ్, కోర్సెరా, యుడెమీ వంటి లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్ నుంచి నేర్చుకోవచ్చు.

● 'క్యూబర్‌నెటిస్ ఫర్ బిగినర్స్, డెవోప్స్ విత్ క్యూబర్‌నెటిస్, కోర్ కాన్సెప్ట్స్, క్యూబర్‌నెటిస్ ఫర్ డెవలపర్స్' అంటూ రకరకాలైన కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా దీన్ని సులభంగా అధ్యయనం చేయవచ్చు.

ఉద్యోగాలు

సాధారణంగా క్యూబర్‌నెటిస్ సర్టిఫికేషన్‌తో రెండు రకాలైన మార్గాల్లో వెళ్లవచ్చు. ఒకటి డెవలపర్, రెండోది అడ్మినిస్ట్రేటర్. సర్టిఫైడ్ క్యూబర్‌నెటిస్ అప్లికేషన్ డెవలపర్, అడ్మినిస్ట్రేటర్, సెక్యూరిటీ స్పెషలిస్ట్.. ఇలా పలు ఉద్యోగాల్లోకి వెళ్లే అవకాశం ఉంది.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

అనంతపురం జిల్లాలో పారామెడికల్ కొలువులు

అనంతపురంలోని ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 56 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టులు 56

1. ఫార్మసిస్ట్ గ్రేడ్ 2- 2
2. ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2- 2
3. రేడియోగ్రాఫర్- 1
4. థియేటర్ అసిస్టెంట్- 8
5. ల్యాబ్ అటెండెంట్- 2
6. పోస్ట్‌మార్టం అసిస్టెంట్- 3
7. మెడికల్ రికార్డ్ అసిస్టెంట్/ రికార్డ్ అసిస్టెంట్- 2
8. జనరల్ డ్యూటీ అటెండెంట్ జీడీఏ/ ఎంఎన్‌వో/ ఎఫ్ఎన్‌వో- 28
9. ఆఫీస్ సబార్డినేట్- 1
10. ప్లంబర్- 5
11. ఎలక్ట్రీషియన్- 1
12. ఆడియోమెట్రీషియన్/ ఆడియోమెట్రిక్ టెక్నీషియన్- 1

అర్హతలు: పోస్టును అనుసరించి పదో తరగతి, ఐటీఐ, డీఫార్మసీ, బీఫార్మసీ, డీఎంఎల్‌టీ, నర్సింగ్ ఆర్డర్లీ కోర్సు, డిప్లొమా.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం, రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను అనంతపురంలోని హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ కార్యాలయంలోని నిర్దిష్ట కౌంటర్లలో అందజేయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 21.10.2023.
వెబ్‌సైట్: https://ananthapuramu.ap.gov.in

కృష్ణాజిల్లాలో మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్సులు

మచిలీపట్నంలోని ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కృష్ణా జిల్లాలో ప్రభుత్వాసుపత్రుల్లో 52 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టులు 52

- స్టాఫ్ నర్స్: 24
- మెడికల్ ఆఫీసర్: 10
- మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్: 8
- ఎల్‌జీఎస్: 4
- సపోర్టింగ్ స్టాఫ్: 3
- ఫిజియోథెరపిస్ట్: 2
- సెక్యూరిటీ గార్డ్: 1

అర్హతలు: పోస్టును అనుసరించి పదో తరగతి, 10+2, సర్టిఫికెట్ కోర్సు, జీఎన్ఎం/ బీఎస్సీ నర్సింగ్, బీపీటీ, ఎంబీబీఎస్.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం, రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, పరాసుపేట, నాయర్‌బడ్డి సెంటర్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 20.10.2023.
వెబ్‌సైట్: https://krishna.ap.gov.in

జనరల్ డ్యూటీ అటెండెంట్, ఆఫీస్ సబార్డినేట్‌లు

విజయనగరంలోని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్), డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 8 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పోస్టులు 8

- ఆడియోమెట్రీషియన్/ ఆడియోమెట్రీ టెక్నీషియన్: 2
- జనరల్ డ్యూటీ అటెండెంట్: 05
- ఆఫీస్ సబార్డినేట్: 1

అర్హతలు: పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియట్, బీఎస్సీ (ఆడియాలజీ), డిప్లొమా.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం, రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను అవసరమైన పత్రాలతో పాటు జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్, జిల్లా ఆసుపత్రి, విజయనగరం కార్యాలయంలో అందజేయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 25.10.2023.
వెబ్‌సైట్: https://vizianagaram.ap.gov.in

వాక్-ఇన్

అనంతపురంలో సీనియర్ రెసిడెంట్స్

పోస్టులు 4

అనంతపురంలోని ప్రభుత్వ వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగంలో 4 సీనియర్ రెసిడెంట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: పీడియాట్రిక్స్‌లో మెడికల్ పీజీ.
ఇంటర్వ్యూ తేదీ: 20-10-2023.
స్థలం: ప్రిన్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురం.
వెబ్‌సైట్: https://ananthapuramu.ap.gov.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

లా/లీగల్
సంస్థ: ప్రేరణ లీగల్
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 26
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/df5466

ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ
సంస్థ: రాస్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.6,000-10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 26
అర్హతలు: ఫొటోగ్రఫీ నైపుణ్యం
☛ internshala.com/i/3dcb53

మెకానికల్ ఇంజినీరింగ్ (డిజైన్ అండ్ 3డీ ప్రింటింగ్)
సంస్థ: మేకర్ గ్లోబల్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 25
అర్హతలు: ఏఎన్ఎస్‌వైఎస్, ఆటోడెస్క్ వ్యూజన్ 360, కెటియ, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, కీషాట్, ఎంఎస్-ఆఫీస్, పీటీసీ క్రియో, సాలిడ్ వర్క్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6c69cf

ఆపరేషన్స్
సంస్థ: బ్యాక్ టు బేసిక్స్ లెర్నింగ్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 26
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/a6c72c

ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్

డేటా ఎంట్రీ
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 24
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యం
☛ internshala.com/i/ddd5a6

కంటెంట్ రైటింగ్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 23
అర్హతలు: ఎస్ఈఓ, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/95e74e

గ్రాఫిక్ డిజైన్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 23
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఇంగ్లిష్ మాట్లాడం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/041789

విశాఖపట్నంలో

మార్కెటింగ్ అండ్ మార్కెట్ అనలిటిక్స్
సంస్థ: గోప్రయాణ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 25
అర్హతలు: అకౌంటింగ్, ట్యాలీ నైపుణ్యాలు
☛ internshala.com/i/f80598

నౌకాదళంలో చేరతారా?

భారతీయ నౌకాదళం పరిమిత కాల సేవల నిమిత్తం అవివాహిత స్త్రీ, పురుషుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఇంజినీరింగ్, బీజీ డిప్లొమా, ఎమ్మెస్సీ, ఎంబీఏ చదివిన వారు వీటికి పోటీ పడొచ్చు. అకడమిక్ మార్కులు, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షలతో నియామకాలు చేపడతారు. ఎంపికైనవారికి శిక్షణ నిర్వహించి, విధుల్లోకి తీసుకుంటారు. ఈ అవకాశం వచ్చినవారికి సబ్ లెఫ్టినెంట్ హోదాతో ఆకర్షణీయ వేతనం, ప్రోత్సాహకాలు దక్కుతాయి.

ఎగ్జిక్యూటివ్, ఎడ్యుకేషన్, టెక్నికల్ బ్రాంచీల్లో 224 ఖాళీలు ఉన్నాయి. జనరల్ సర్వీస్, ఏటీసీ, పైలట్, లాజిస్టిక్స్.. తదితర విభాగాల్లో వీటిని భర్తీ చేస్తారు. వచ్చిన దరఖాస్తులు పరిశీలించి, అకడమిక్ ప్రతిభతో అభ్యర్థులను వడపోస్తారు. ఒక్కో పోస్టుకు కొంత మందిని చొప్పున ఎంపిక చేసి, సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇందులో మెరిట్ మార్కులు పొందినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణలోకి తీసుకుంటారు. ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికలో ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం. అన్ని పోస్టులకూ 60 శాతం మార్కులు తప్పనిసరి. ఇంటర్వ్యూలో విజయవంతమైనవారికి నేవల్ అకాడెమీ, ఎజిమాళలో వచ్చే జూన్ నుంచి 44 వారాలపాటు తర్ఫీదునిస్తారు. అనంతరం సబ్ లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఇలా చేరినవారికి లెవెల్ 10 మూలవేతనం రూ.56,100 అందుతుంది. దీనికి డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర ప్రోత్సాహకాలు ఉంటాయి. అందువల్ల తొలి నెల నుంచే వీరు రూ.లక్షకు పైగా వేతనం పొందవచ్చు. ప్రొబేషన్ వ్యవధి రెండేళ్లు. వీరు పదేళ్లు విధుల్లో కొనసాగుతారు. అనంతరం పనితీరు, సంస్థ అవసరాల ప్రకారం మరో నాలుగేళ్లు పొడిగిస్తారు. ఆ తర్వాత ఉద్యోగం నుంచి వైదొలగాలి.

విభాగాలవారీ ఖాళీలు, అర్హతలు

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్: జనరల్ సర్వీస్ హైడ్రో క్యాడర్ విభాగంలో 40 ఖాళీలు ఉన్నాయి. వీటికి ఏదైనా బ్రాంచీలో బీఈ/బీటెక్ చదివినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ 8, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్ 18, పైలట్ 20 ఖాళీలు ఉన్నాయి. వీటికి బీఈ/బీటెక్ విద్యార్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు. పది, ఇంటర్, ఇంజినీరింగ్‌లో 60 శాతం మార్కులు తప్పనిసరి. అలాగే పది లేదా ఇంటర్ ఇంగ్లిష్‌లోనూ 60 శాతం ఉండాలి. లాజిస్టిక్స్ విభాగంలో 20 ఖాళీలకు బీఈ/బీటెక్/ఎంబీఏ/ఎంసీఏ/ఎమ్మెస్సీ(ఐటీ) లేదా ఫైనాన్స్/ లాజిస్టిక్స్/ సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్/ మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏ విద్యార్హతతో దరఖాస్తు చేసుకున్నప్పటికీ 60 శాతం మార్కులు తప్పనిసరి.

ఎడ్యుకేషన్ బ్రాంచ్: మొత్తం 18 ఖాళీలు. వీటికి నిర్దేశిత విభాగాల్లో బీఎస్సీ/ఎమ్మెస్సీ/బీఈ/బీటెక్ 60 శాతం మార్కులు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

టెక్నికల్ బ్రాంచ్: ఇంజినీరింగ్ బ్రాంచ్‌లో 30, ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లో 50, నేవల్ కన్‌స్ట్రక్టర్ విభాగంలో 20 ఖాళీలు ఉన్నాయి. వీటికి నిర్దేశిత బ్రాంచీల్లో బీఈ/బీటెక్ 60 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు.

వయసు: పై అన్ని పోస్టులకూ ఆ విభాగాన్ని బట్టి జులై 2, 1999/2000 - జనవరి/జులై 1, 2003/2005 మధ్య జన్మించాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 29.
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in/

ఎంబ్రియాలజిస్ట్ అయ్యేదెలా?

ఇంటర్మీడియట్ (బైపీసీ) రెండో సంవత్సరం చదువుతున్నాను. ఎంబ్రియాలజిస్ట్ కావాలంటే బీఎస్సీలో ఏ సబ్జెక్టులు చదవాలి? ఉన్నతవిద్య, ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి? – దీపిక

● ఎంబ్రియాలజిస్టులు పునరుత్పత్తి అంచనాలు, సంతానోత్పత్తి పరిశోధన, సంతానోత్పత్తి పద్ధతుల అధ్యయనంపై దృష్టి పెడతారు. ముఖ్యంగా పిండ సంరక్షణలో నైపుణ్యంతోపాటు పునరుత్పత్తి సమస్యల చికిత్సకు నూతన ఆవిష్కరణలు చేస్తారు. గర్భం దాల్చడంలో ఇబ్బంది ఉన్న రోగులకు కౌన్సెలింగ్, చికిత్సలో వైద్యులతో కలిసి పని చేస్తారు. ఎంబ్రియాలజిస్ట్ అవ్వాలంటే క్లినికల్ లాబొరేటరీ పద్ధతులపై లోతైన జ్ఞానం, పునరుత్పత్తి శాస్త్రంపై అవగాహన అవసరం. ఈ శాస్త్రంపై ఆసక్తి ఉన్నవారు బీఎస్సీలో బయోలాజికల్ సైన్స్/ బయోకెమిస్ట్రీ/ జెనెటిక్స్ చదవాలి. బీఎస్సీ తరువాత ఎంబ్రియాలజిలో సర్టిఫికెట్/

డిప్లొమా/ డిగ్రీ చేసే ప్రయత్నం చేయండి. ఈ కోర్సులు అందుబాటులో లేకపోతే ఎమ్మెస్సీలో మైక్రోబయాలజీ/ బయోకెమిస్ట్రీ/ జెనెటిక్స్ లాంటి కోర్సులు చేసి, ఎంబ్రియాలజీ సంబంధిత క్లినికల్ ల్యాబ్‌లో ఇంటర్న్‌షిప్ చేసి, ఆ రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోండి. మనదేశంలో ఎంబ్రియాలజీ రంగంలో ఉన్నత విద్యకు అవకాశాలు ఎక్కువగా లేవు. మైక్రోబయాలజీ/ బయోకెమిస్ట్రీ/ జెనెటిక్స్ /యానిమల్ బయాలజీ / రిప్రొడక్టివ్ బయాలజీల్లో ఎంబ్రియాలజీకి సంబంధించిన అంశాల్లో పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టోరల్ రిసెర్చ్ కోసం విదేశాలకు వెళ్ళవచ్చు. మీకు ఆసక్తి ఉంటే విదేశాల్లోనే పీజీ, పీహెచ్‌డీ చేసే ప్రయత్నం చేయండి. ఎంబ్రియాలజీ కోర్సులు చదివినవారికి సంతాన సాఫల్య కేంద్రాల్లో, క్లినికల్ లాబొరేటరీల్లో ఉద్యోగావకాశాలు ఉంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పది పాసయ్యారా? కేంద్ర కొలువుకు పోటీపడొచ్చు!

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 677 పోస్టులు

కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖకు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో.. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 362 సెక్యూరిటీ అసిస్టెంట్/ మోటార్ ట్రాన్స్‌పోర్ట్, 315 మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (జనరల్).. మొత్తం 677 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టుల్లో విజయవాడ సబ్సిడీ ఇంటెలిజెన్స్ బ్యూరోకు 17, హైదరాబాద్ సబ్సిడీ ఇంటెలిజెన్స్ బ్యూరోకు 15 కేటాయించారు.

677 పోస్టుల్లో.. అన్‌రిజర్వుడ్‌కు 404, ఓబీసీలకు 125, ఎస్సీలకు 34, ఎస్టీలకు 55, ఈడబ్ల్యూఎస్‌లకు 59 ఉన్నాయి.

● సెక్యూరిటీ అసిస్టెంట్/ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ పోస్టులకు.. పదోతరగతి పాసై, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. ఏడాది పని అనుభవంతోపాటు మోటార్ మెకానిజం పరిజ్ఞానం ఉండాలి. వయసు 27 సంవత్సరాలు మించకూడదు.

● ఎంటీఎస్ పోస్టులకు.. అభ్యర్థులు పదోతరగతి పాసవ్వాలి. వయసు 18-25 సంవత్సరాలు ఉండాలి.

దరఖాస్తు రుసుము రూ.500.

ఎంపిక: రాతపరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, వైద్యపరీక్ష ఆధారంగా ఎంపిక అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఎస్ఏ/ఎంటీ, ఎంటీఎస్ అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు.

● టైర్-1లో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, నాలుగు పార్ట్‌లు ఉంటాయి. పార్ట్-ఎ) జనరల్ అవేర్‌నెస్ (40 మార్కులు), బి) క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (20 మార్కులు), సి) న్యూమరికల్/ అనలిటికల్/లాజికల్ ఎబిలిటీ అండ్ రీజనింగ్ (20 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (20 మార్కులు). పరీక్ష వ్యవధి 60 నిమిషాలు. ప్రతి ప్రశ్నకూ 1 మార్కు కేటాయించారు. ప్రతి తప్పు సమాధానానికీ 1/4 వంతు మార్కు తగ్గిస్తారు.

● టైర్-2 పరీక్షను రెండు పోస్టులకు వేర్వేరుగా 50 మార్కులకు నిర్వహిస్తారు. ఎస్ఏ/ఎంటీ పోస్టులకు మోటార్ మెకానిజమ్, డ్రైవింగ్ టెస్ట్ కమ్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఇన్‌స్ట్రక్టర్ ఆదేశాల మేరకు అభ్యర్థులు మోటార్ వెహికల్ నడపాలి. అభ్యర్థికి ఉండే ప్రాక్టికల్ నాలెడ్జ్‌నూ, చిన్న మరమ్మతులు, వాహన నిర్వహణ నైపుణ్యాన్నీ పరీక్షిస్తారు. ఈ పరీక్షలో అన్‌రిజర్వుడ్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 35 శాతం, ఓబీసీ 34, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 33 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి.

● టైర్-2లో భాగంగా.. ఎంటీఎస్/జనరల్ అభ్యర్థులకు ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్‌లో డిస్క్రిప్టివ్ టెస్ట్ ఉంటుంది. 150 పదాలతో ఇంగ్లిష్‌లో వ్యాసం రాయాలి. ఒకాబ్యులరీ, గ్రామర్, సెంటెన్స్ స్ట్రక్చర్, సిననిమ్స్, యాంటనిమ్స్, కరెక్ట్ యూసేజ్, కాంప్రహెన్షన్ ఉంటాయి. పరీక్ష వ్యవధి గంట. దీంట్లో 20 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి.

● టైర్-1లో సాధించిన మార్కుల ఆధారంగానే ఎంటీఎస్ అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది. టైర్-2 అనేది ఎంటీఎస్ అభ్యర్థులకు అర్హత పరీక్ష మాత్రమే. టైర్-1, టైర్-2లో చూపిన ప్రతిభ ఆధారంగా ఎస్ఏ/ఎంటీ అభ్యర్థుల తుది జాబితాను రూపొందిస్తారు.

సన్నద్ధత

బ్యాంక్, ఆర్ఆర్‌బీ.. మొదలైన పోటీ పరీక్షల్లో జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, న్యూమరికల్/ అనలిటికల్/ లాజికల్ ఎబిలిటీ అండ్ రీజనింగ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్‌ల నుంచి ప్రశ్నలు ఇస్తారు. కాబట్టి వీటికి సంబంధించిన పాత ప్రశ్నపత్రాలను సాధన చేస్తుండాలి.

● పరీక్ష వ్యవధి గంట. నిర్ణీత వ్యవధిలోనే పాత ప్రశ్నపత్రాలను పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. మొదట్లో సమయం ఎక్కువగా తీసుకున్నా.. సాధన ద్వారా నిర్ణీత సమయం లోపలే పూర్తిచేయడం అలవాటు అవుతుంది.

● జనరల్ అవేర్‌నెస్‌కు 40 మార్కులు కేటాయించారు. దీనిపై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించాలి. దీంట్లో భాగంగా చుట్టూ జరుగుతున్న అంశాల పట్ల అభ్యర్థికి ఉన్న అవగాహనను పరీక్షిస్తారు జాతీయ, అంతర్జాతీయ వార్తలను గమనిస్తుండాలి. దినపత్రికలు చదవడం, టీవీలో వార్తలు చూడటాన్ని అలవాటు చేసుకోవాలి.

● ఆన్‌లైన్‌లో మాక్ టెస్టులు రాయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఏయే అంశాల్లో మెరుగ్గా ఉన్నారో.. ఎక్కడ వెనకబడ్డారో తెలుస్తుంది. దీంతో బలాలు, బలహీనతలను సమీక్షించుకుని నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుంది.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: అనంతపురం, చీరాల, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్. ఈ కేంద్రాల్లో ఐదింటిని దరఖాస్తు స